




ఆసిఫాబాద్ టౌన్ : ఎన్నికల ప్రచార పాటను ఆవిష్కరిస్తున్న కోవలక్ష్మి,ఎమ్మెల్యే ఆత్రం సక్కు



రజక సంఘం ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన రజకులు



వాంకిడి:కోమటిగూడలో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న సర్పంచ్ మంగళ ,ఉప సర్పంచ్ పురుషోత్తం

# అన్ని వర్గాల సంక్షేమానికి కృషి



ఆసిఫాబాద్ టౌన్ :భవన నిర్మాణ సంఘం నాయకులతో మాట్లాడుతున్న అభ్యర్థి కోవలక్ష్మి, పక్కన ఎమ్మెల్యే ఆత్రం సక్కు

- **ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించిన అభ్యర్థి కోవలక్ష్మి**
- **బీఆర్ఎస్‌కు పలు సంఘాల మద్దతు**

ఆసిఫాబాద్ టౌన్, నవంబర్19 : అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు బీఆర్ఎస్ అభ్యర్థి కోవలక్ష్మి తెలపారు. అదివారం జిల్లా కేంద్రంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సంఘాల సమావేశాలకు ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కార్మికుల పక్షాన బీఆర్ఎస్ అండగా నిలుస్తున్నదన్నారు. కష్టజీవులైన భవన నిర్మాణ కార్మికులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీచ్చారు. పద్మశాలీ సంఘానికి తన వంతుకు ఇప్పటికే భవనం మంజూరు చేశామని దాన్ని పూర్తి చేసే బాధ్యత తనేదేన్నన్నారు. ఇంతే కాకుండా ఎండోమెంట్ ద్వారా ఆలయ నిర్మాణం, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తామని చెప్పారు. రజక సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. రజకుల సమస్యలను పరిష్కరించడంతో పాటు కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని హామీనిచ్చారు. రజకులు ఎకదాటిపై ఉండి తమకు మద్దతు ఇవ్వడం పై కృతజ్ఞతలు తెలిపారు. నాయక్‌పోడ్ సంఘం బీఆర్ఎస్‌కి మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తిర్మానం చేసి పత్రాన్ని అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. వాంకిడి మండలం ఖామన గ్రామానికి చెందిన చేగురి విజయ, విగ్నేష్‌లు కోవలక్ష్మి చేసిన సేవ కార్యక్రమలను వివరిస్తూ పాటను రూపొందించారు. దీన్ని కోవలక్ష్మి నివాసంలో పాట సీడీని అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వర్‌రావు, ఎంపీపీ మల్లికార్జున్ యాదవ్, మాజీ ఎంపీపీ బాలేశ్వర్‌గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్లు చిరువేరు వెంకన్న, గాదెవెణి మల్లేశ్, మర్సుకోల సరస్వతి, తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు బుర్స పోచ్చయ్య, పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల అంజనేయులు, భవన నిర్మాణ సంఘం జిల్లా అధ్యక్షుడు సప్తె బాలకిషన్, రజక సంఘం నాయకులు కడతల మల్లయ్య, గణపతి, రజేందర్ తదితరులు పాల్గొన్నారు.

**• బీఆర్ఎస్‌లో పలువురి చేరికలు**

ఆసిఫాబాద్ మండలంలోని గుండి గ్రామానికి చెందిన పలువురు ఆదివారం కోవలక్ష్మి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కోవలక్ష్మి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోవలక్ష్మి మాట్లాడుతూ, గుండి వాగు బ్రిడ్జిని తమ హయాంలో బాధ్యతగా తీసుకొని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని కొంతమంది ప్రజల్లో ఆందోళన కల్గిస్తున్నారని విమర్శించారు. ఎవరు ఏమీ చెప్పినా గ్రామ ప్రజలకు రోడ్డు సౌకర్యం కల్పించడం తమ బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వర్‌రావు, మర్సుకోల సరస్వతి, గుండి ఎంపీటీసీ గాదెవెణి మల్లేశ్, మాజీ ఎంపీటీసీ రవీందర్, నాయకులు సలాం, కాశయ్య,శంరావు తదితరులు ఉన్నారు.

**• ప్రచారంలో దూసుకెళ్తున్న బీఆర్ఎస్**


వాంకిడి,నవంబర్ 19:మండంలోని వివిధ గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో ముందుంది.ఆసిఫాబాద్ నియోజక వర్గంలోని ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మికు మద్దతు తెలుపుతూ కోమటిగూడలో సర్పంచ్ మంగళ, ఉప సర్పంచ్ పురుషోత్తం ఆధ్వర్యంలో ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. అలాగే సవాతి, దాబా, నౌధరి, ఆర్లీ, బంబార, యేగాం, ఖమాన, కనర్‌గాం, కోమాటిగూడ, దుబాగూడ, సోనాపూర్, బెండార, ఖిరిడి, సరాండితో పాటు ఆయా గ్రామాల్లో ఎంపీపీ, జడ్పీటీసీ,ఎంపీటీసీ,సర్పంచ్‌లు, కార్యకర్తలు, నాయకులు, పార్టీ శ్రేణులు ఉద యం, రాత్రి రెండు పూటలా వీధుల్లో, ఇంటింటా తిరుగుతూ కోవలక్ష్మి కారు గుర్తుకే ఓటు వేసి ఎమ్మెల్యేగా కోవలక్ష్మిను అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో గ్రామాధ్యక్షుడు, వెంకట్రావ్, నానాజీ, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

**• జైనూర్‌లో మండలంలో**

జైనూర్, నవంబర్ 19: మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టొను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇంతియాజ్‌లాల్, జైనూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మెస్రం పార్వతీలక్ష్మణ్, ఉపసర్పంచ్ అబ్బు, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు మడవి భీంరావ్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు కుమ్రం భగవంతరావు, ఎంపీటీసీ ఆత్రం జుగాది రావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మెస్రం అంబాజీరావ్, లచ్చు పటేల్,సతీశ్ ముండే నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**• కోవ లక్ష్మిని గెలిపించాలని ప్రచారం**

రెబ్బెన, నవంబర్ 19: మండలంలోని పలు గ్రామాల్లో ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని భారీ మోజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు విస్తృత ప్రచారం నిర్వహించారు. పలు గ్రామా ల్లో ఇంటింటా తిరుగుతూ బీఆర్ఎస్ సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ కోవలక్ష్మిని గెలిపించాలని ఓటు అభ్యర్థించారు.



జైనూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# పత్తి కొను ‘గోల్ మాల్’

- **తూకంలో వ్యాపారస్తుల మోసం**
- **ఆగమవుతున్న రైతులు**
- **చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకోలు**

జైనూర్ నవంబర్ 19: ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలో పత్తి కొనుగోలులో వ్యాపారస్తులు పెద్ద ఎత్తున గోల్‌మాల్ చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. సంవత్సరం అంతా రైతులు కష్టపడి పండించిన పత్తి పంట కొనుగోలులో వ్యాపారస్తులు మధ్యవర్తుల వ్యవహారం గందరగోళంగా మారింది. దళారి వ్యవస్థ అరికట్టేందుకు ప్రభుత్వం మార్కెట్ కమిటీలను ఏర్పాటు చేసింది. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో ఈ మార్కెట్ యార్డులలో పత్తి కొనుగోలు చేయాల్సి ఉంటుంది. దీనికోసం ఉట్నూర్ జైనూర్ సిర్పూర్(యు)లింగాపూర్ మండలాలకు మండల కేంద్రంలో మార్కెటింగ్ యార్డు ఉంది. వ్యాపారస్తులు రైతుల నుంచి పత్తి కొనుగోలు చేయాల్సి ఉన్నా వారు కూడా మార్కెట్ యార్డులోనే ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుకూలంగా కొనుగోలు చేయాలి.కానీ ఇక్కడ దీనికి భిన్నంగా వ్యవహారం కొనసాగుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అమాయక గిరిజన రైతులు పంట అమ్మకానికి ఎక్కువగా వ్యాపారస్తులను ఆశ్రయించడంతో ఈ పరిస్థితులు నెలకొన్నాయి. అంతేకాకుండా గ్రామాల్లోకి వాహనాలతో వెళ్తున్న దళారులు అక్కడే రైతుల దగ్గర నుంచి పత్తిని కొనుగోలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. అయితే ఈ ప్రక్రియలో రైతులు అనేక విధాలుగా నష్టపోతున్నారు. తూకం విషయంలో వ్యాపారస్తులు అవకతవకలకు పాల్పడుతున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. 30 కిలోల పత్తి తూకానికి నాలుగు కిలోల వరకు మోసం జరుగుతున్నట్లు రైతులు మండిపడుతున్నారు. రైతులకు పత్తి పంట చేతికి రావడంతో దళారులు తెల్ల బంగారం కొంటూనే రైతులను నిండా మంచుతున్నారని రైతులు వాపోతున్నారు. రైతన్నలను తూకంతో మోసగిస్తున్నారని రైతులు పేర్కొంటున్నారు. పంట విక్రయానికి రైతులు సన్నద్ధం అవుతుండంతో కొనుగోలు కేంద్రాలు తెరవకముందే దళారులు రైతుల వద్దకు చేరుకొని పత్తిని కొంటున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా తక్కువ తూకంతో నిలువునా రైతులని ముంచుతున్నారని ఆరోపణలున్నాయి. ఈ అక్రమాలను అరికట్టాల్సిన తూనికల కొలతలు, మార్కెటింగ్ శాఖ అధికారులు వ్యాపారస్తులు, దళారులపై ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పత్తి కొనుగోళ్లు ప్రారంభం కావడంతో అధికారులు చర్యలు తీసుకుంటే మరింత మం ది మోస పోకుండా ఉంటుందని రైతులు వాపోతున్నారు.



జైనూర్‌లోని ఓ ప్రైవేట్ దుకాణంలో పత్తి తూకం వేస్తున్న వ్యాపారులు



అనుమతి లేని తూకంతో కొనుగోలు చేస్తున్న పత్తి

### 4 కిలోల పత్తిని మాయం చేస్తున్నరు..



వ్యాపారులు గిరిజన రైతులకు తుకంలో ముంచుతున్నారు.వారి వద్ద క్వింటల్ పత్తికి కనిసం 4 కిలోల పత్తిని మాయం చేస్తున్నరు వ్యవసాయశాఖ అధికారులు వెంటనే దుకాణాలను సందర్శించి గిరిజన రైతులకు మొసం జరగకుండా కాపాడాలి.ప్రభుత్వ మార్కెట్ యార్డులోనే పత్తి కొనుగోలు అయ్యేల చర్యలు తీసుకోవాలి.దళారి వ్యవస్థాను ఇప్పుడైన వ్యాపారులు మానుకోవాలి.

- ఆత్రం జుగదిరావ్,రైతు, గుడామామడ

### దళారీ వ్యవస్థ పూర్తిగా పోవాలి..



మాది గూడ మామడ జీపీ మేము ఆదీవాసులం మా కాడ చదువుకున్న రైతులు చాలా తక్కువ. జైనూర్‌లో ప్రైవెటు పత్తి కొనుగోలు జోరుగా సాగుతుంది. వ్యవసాయ శాఖ అధికారులు పట్టించుకుంటే బాగుంటుంది. సంవత్సరం పాటు కష్టపడి పండించిన పంటను తుకంలో సుమారుగా 1క్వింటల్ కి 3నుంచి4 కిలలో పత్తిని దళారులు మాయం చేస్తున్నారు. ఈ వ్యవస్థా బంద్ కావాలి మా గిరిజనులకు ఏమి తెలియదు వారు అమాయకులు అధికారులు దీనిపై నిఘా పెట్టాలని కోరుతున్నాం.

- కుమ్ర దేవ్‌షావ్ , మాన్కుగూడ